క్లుప్తంగా

సీసీరోడ్డు పనులు ప్రారంభం



బీష్మనగర్‌లో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ బీష్మనగర్ కాలనీలో మంగళవారం మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. నాణ్యతగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బంగారు అనితప్రభాకర్, 20వ డివిజన్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధికి కృషి

తుక్కుగూడ: వార్డు అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామని కౌన్సిలర్ వై.శివకుమార్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల 4వ వార్డులో సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డులో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ధనవర్ష, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

మీర్‌పేట: మీర్‌పేట న్యూగాయత్రీనగర్ ఫేజ్-1లో అనుమతి లేకుండా చేపడుతున్న నిర్మాణాన్ని కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది మంగళవారం కూల్చివేశారు. 20వ డివిజన్‌లోని ఖాళీ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసి మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని శ్రీగాయత్రీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో టీపీఎస్ మంజు భార్గవి సిబ్బందితో కలిసి అక్రమ నిర్మాణాన్ని జేసీబీతో కూల్చివేయించారు.

నియామకం

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు క్యారగారి శ్రీధర్‌ను పార్టీ అధిష్టానం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ చైర్మన్‌గా నియమించింది. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నగరిగారి ప్రీతం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శ్రీధర్‌కు నియామకపత్రం అందజేశారు. నియామకానికి సహకారం అందించిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం, మంత్రి, పార్టీ పెద్దలకు, స్థానిక నాయకులకు శ్రీధర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కుక్కలకు విష ప్రయోగంపై వాట్సాప్‌లో సీపీకి ఫిర్యాదు



మృతి చెందిన వీధి శునకం

మీర్‌పేట: విష ప్రయోగం చేసి శునకం (వీధి కుక్క) మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని వాట్సాప్ ద్వారా రాచకొండ పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు ద్వారకామయి పీఠాధిపతి గోపాలకృష్ణానందస్వామి తెలిపారు. మీర్‌పేట కార్పొరేషన్ పరిధి ప్రశాంతి హిల్స్ రోడ్ నం-5లోని ద్వారకామయి సాయిబాబా పీఠం వద్ద ఉండే శునకానికి గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి పెడిగ్రీలో విషం కలిపి పెట్టడంతో మృతి చెందిందని, వెటర్నరీ వైద్యునితో పరీక్ష చేయించగా విష ప్రయోగంతోనే చనిపోయిందని నిర్ధారించారని పేర్కొన్నారు. నెల రోజుల వ్యవధిలో 6 వీధి కుక్కలకు విషప్రయోగం చేసి చంపారని తెలిపారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్‌కు కూడా సమాచారం అందించానని గోపాలకృష్ణానంద స్వామిజీ వివరించారు.

ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే



సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ ఇందిరాదేవి, కమిషనర్ జ్ఞానేశ్వర్

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని లెనిన్‌నగర్ 34వ డివిజన్‌లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మంగళవారం బాలాపూర్ మండల తహసీల్దార్ ఇందిరాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లో ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లకు 13 వేల 325 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో ఇప్పటివరకు 800 ఇళ్ల వివరాలను సర్వేలో సేకరించామని తెలిపారు. తహసీల్దార్ వెంట ఆర్‌ఓ చంద్రప్రకాశ్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

కొనుగోలు కేంద్రం వెలవెల

- కొర్రీలతో ధాన్యాన్ని విక్రయించడానికి మొగ్గుచూపని రైతులు
- ప్రైవేట్ వ్యాపారులకే విక్రయిస్తున్న వైనం
- ఇప్పటివరకు కేవలం 2200 బస్తాలే కొనుగోలు

కందుకూరు: నిబంధనలతో వరి ధాన్యం విక్రయించడానికి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆశ్రయించడం లేదు. దీనికి కారణం బహిరంగ మార్కెట్‌లో ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర కంటే అధికంగానే లభించడంతో పాటు ఎలాంటి కొర్రీలు లేకుండా ధాన్యం సేకరించడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకే విక్రయించడానికి అధికంగా మొగ్గు చూపుతున్నారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వెలవెలబోతోంది. ఇది మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం పరిస్థితి.

కేవలం 2200 బస్తాలే..

కందుకూరు పీఏసీఎస్ కార్యాలయం వద్ద నవంబర్ 4వ తేదీన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దొడ్డు రకం ధాన్యంకు క్వింటాల్‌కు రూ.2150, సన్న రకంకు రూ.2320తో పాటు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నారు. కాగా తప్పనిసరిగా తేమ శాతం 17లోపు ఉండటంతో పాటు తాలు లేకుండా ఉండాలి. దీంతో ఇప్పటివరకు కేవలం 2200 బస్తాలు మాత్రమే కొనుగోలు



వెలవెలబోతున్న కందుకూరు పీఏసీఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రం

కేంద్రానికి రైతులు తెచ్చి విక్రయించారు.

నిబంధనలతోనే అనాసక్తి..

కాగా కొనుగోలు కేంద్రంలో సవాలక్ష కొర్రీలు ఉండటంతో పాటు ధాన్యాన్ని ఆరబెట్టడం, సంచులు తెచ్చుకుని హమాలీలతో నింపి ట్రాక్టర్ లేదా లారీ వంటి వాహనాల్లో తేవాల్సి రావడం. వీటన్నింటికీ రైతులు అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. అదే వ్యాపారులైతే నేరుగా పొలాల వద్దకే సంచులు, హమాలీలు, వాహనాలతో వచ్చి కోత కోసిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. పచ్చిగా ఉన్నప్పుడే ధాన్యాన్ని కొంటుడటంతో పాటు నాణ్యతను బట్టి దొడ్డు రకానికి క్వింటాల్‌కు రూ.1900 నుంచి రూ.2100, సన్న రకాలైతే రూ.2300 నుంచి



పడి ఉన్న ఖాళీ గోనె సంచులు

రూ.2500 వరకు ధర పెడుతున్నారు. దీంతో రైతులకు ఎలాంటి తలనొప్పి లేకుండా ధాన్యం ప్రభుత్వం అందించే మద్దతు ధరతో పాటు ఒక్కోసారి అంత కంటే అదనంగా వస్తుండటంతో ప్రైవేట్ వ్యాపారుల వైపే మొగ్గు చూపుతున్నారు. దీంతో పీఏసీఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వెలవెలబోయి కన్పిస్తోంది.

యువత క్రీడల్లోనూ రాణించాలి

- ఎంపీడీఓ శైలజ

మహేశ్వరం: యువత చదువులో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీడీఓ శైలజ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గడికోట మైదానంలో సీఎం కప్ క్రీడాపోటీలను ప్రారంభించి, గెలుపొందిన విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. అంతకుముందు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించి, పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, ఎంఈఓ కస్నానాయక్,



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ శైలజ, నాయకులు

కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్‌ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వత్తుల రఘుపతి, మల్లేశ్‌యాదవ్, సాంబయ్య, ప్రవీణ్, రాఘవేందర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జైపాల్, శ్రీకాంత్

చేవెళ్ల: అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జైపాల్, శ్రీకాంత్ అన్నారు. చేవెళ్లలో మంగళవారం తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలిపేందుకు వెళ్తున్న పీడీఎస్‌యూ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించాలని అడుగుతున్న పీడీఎస్‌యూ నాయకులను అరెస్టులు చేయడం సరైందికాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వసతి గృహాల్లో సరైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో అశోక్, ప్రభాస్, శ్రీకాంత్ ఉన్నారు.

నేడు లైఫ్ సపోర్ట్ ఉచిత శిక్షణ కార్యక్రమం

శంషాబాద్: జనతా హృదయాలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంఎంఆర్ కన్వెన్షన్ హాల్, శంషాబాద్‌లో బుధవారం ఉదయం 9 గంటల నుంచి ప్రాథమిక లైఫ్ సపోర్టు స్కిల్స్, శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో సీపీఆర్‌పై ఉచితంగా అవగాహన కల్పిస్తారు. ముఖ్య అతిథిగా జయప్రకాశ్ నారాయణ, ప్రముఖ హృదయ సంబంధిత నిపుణుడు మల్‌రెడ్డి హనుమంత్‌రెడ్డి, చర్మవ్యాధుల నిపుణురాలు ఎం.మేథినిరెడ్డి హాజరుకానున్నారు. యువత, విద్యార్థులు, శంషాబాద్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- ఆర్డీఓ సరిత

షాద్‌నగర్: పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఆర్డీఓ సరిత అన్నారు. మంగళవారం పెన్షనర్స్ డే సందర్భంగా పట్టణంలోని పెన్షనర్ల భవనంలో పెన్షనర్లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీఓ హాజరై మాట్లాడుతూ.. పెన్షనర్లు అందరితో కలిసిమెలిసి సుఖసంతోషాలతో జీవించాలన్నారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వానికి నివేదించి పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. పెన్షనర్ల సంఘం షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగికి పెన్షన్ తమ హక్కు అన్నారు. తాను చేసిన సేవా కాలానికి గుర్తింపుగా పెన్షన్ చిన్న పురస్కారమన్నారు. దీనిని ఏ ప్రభుత్వం నిషేధించడానికి వీలు లేకుండా సుప్రీం కోర్టులో కేసు వేసి పెన్షనర్లకు 1982లో పెన్షన్ వచ్చే విధంగా సంఘం ఎంతో కృషి



ఆర్డీఓను సత్కరిస్తున్న పెన్షనర్లు

చేసిందన్నారు. అప్పటి నుంచి డిసెంబర్‌లో పెన్షనర్స్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెన్షనర్లను సన్మానించారు. పెన్షనర్లు ఆర్డీఓ సరితను సత్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జనార్దన్, పాండు, శంకర్, సత్యనారాయణ, నాగేశ్, నర్సింలు, షబ్బీర్, అబ్దుల్ గఫార్, స్వరాజ్‌బాబు, జనార్దన్, పాండు, శంకర్, సత్యనారాయణ, గోపాలస్వామి, గోపాల్‌రావు, రమాదేవి, గిరిజ, అంజు, మాణిక్యం, విష్ణుగౌడ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

చేవెళ్ల: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ నిరంతరం ముందుండి పోరాడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం వద్ద మంగళవారం ఎంఈఓ ఎల్.పురన్‌దాస్‌తో కలిసి నూతనంగా డీఎస్సీ 2024 ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు ఐడీ నెంబర్, ప్రాన్ నెంబర్ ఇప్పించటంలో మండల శాఖ కృషి చేసిందన్నారు. తమ సంఘం ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలపై పోరాటం చేసి పరిష్కరించామన్నారు. చైల్డ్ కేర్ లీవ్స్, 5 ప్రత్యేక సెలవులు సాధించటం ఇలా 50 ఏళ్లుగా అనేక జీవోలను ఇప్పించిన ఘనత పీఆర్టీయూదేనన్నారు. నూతన



ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న పీఆర్టీయూ నాయకులు

ఉపాధ్యాయులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు జయకృష్ణ, బలరాం, కృష్ణ, ప్రకాశ్‌రెడ్డి, దర్శన్‌గౌడ్, జిల్లా నాయకుడు వినోద్, మండల నాయకులు కృష్ణ, నరేందర్‌రెడ్డి, దయానంద్, రాజశేఖర్, నర్సింహారెడ్డి,జాన్సన్,శివకుమార్, సంగీత, అనిత, రవీందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శంకర్, రాంచంద్రయ్య, బాలాజీ, అనసూయ తదితరులు ఉన్నారు.

రైతులపై కేసులను ఎత్తివేయాలి

- ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన
- అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేత

పహాడీషరీఫ్: లగచర్ల రైతులపై ప్రభుత్వం పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, జైల్లో ఉన్న రైతులను వెంటనే విడుదల చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు షర్ఫొద్దీన్ హామెద్, యంజాల జనార్దన్ డిమాండ్ చేశారు. లగచర్ల రైతుల పట్ల సర్కార్ వైఖరిని వ్యతిరేకిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ మంత్రి సబితారెడ్డి ఆదేశానుసారం మంగళవారం జల్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు. తమ పొలాల్లో పరిశ్రమలు వద్దన్నందుకు రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి థర్డ్ డిగ్రీలు ప్రయోగించి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. లగచర్ల ఘటనపై మాట్లాడేందుకు అసెంబ్లీలో కూడా అవకాశం ఇవ్వకపోవడం సరైందికాదన్నారు. రైతులకు ఎక్కడ అన్యాయం జరిగినా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యంజాల అర్జున్, సయ్యద్ ఆరీఫ్ అలీ, నగేశ్, గోపాల్‌రెడ్డి, అనూశ్‌గౌడ్, సలీం, అజీంఖాన్, సయ్యద్ అబ్బాస్ అలీ, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను విడుదల చేయాలి

బడంగ్‌పేట్: లగచర్లలో అరెస్ట్ చేసిన రైతులను బేషరతుగా విడుదల చేయాలని బడంగ్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక బీఆర్ఎస్



పహాడీషరీఫ్: జల్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నాయకులు, కార్పొరేటర్లు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ సూర్యగంటి అర్జున్, కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, నాయకులు తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో నిరంకుశపాలన

మీర్‌పేట: లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని మీర్‌పేట బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. లగచర్ల రైతులకు బేడీలు వేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని నిరసిస్తూ మంగళవారం జిల్లెలగూడలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. కామేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. లగచర్ల రైతులపై వ్యవహరిస్తున్న తీరు కాంగ్రెస్ ప్రభుత్వ అణిచివేత, అమానవీయ, నిరంకుశపాలనకు నిదర్శనమని మండిపడ్డారు. వెంటనే రైతులపై పెట్టిన కేసులను ఎత్తేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు రజాక్, నాయకులు పాల్గొన్నారు.

కందుకూరు: లగచర్లలో అరెస్టయిన రైతులను



బడంగ్‌పేట్‌లో..

వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.మేఘనాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కె.దశరథ, ఎస్.రాజశేఖర్‌రెడ్డి, పి.ఆనంద్, జి.సామయ్య, మహిళా అధ్యక్షురాలు ఇందిరాదేవేందర్, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్ పాల్గొన్నారు.

అక్రమ కేసులు పెట్టడం సరికాదు

హుడాకాంప్లెక్స్: లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ మంగళవారం సరూర్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



మీర్‌పేట: జిల్లెలగూడలో..



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లో..



కందుకూరులో..

సీపీఐకి వంద సంవత్సరాల చరిత్ర

- పార్టీ జిల్లా కార్యదర్శి జంగయ్య

చేవెళ్ల: దేశంలోనే వంద సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ ఒక్కటేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. మండలంలోని కందవాడ గ్రామంలో మంగళవారం సీపీఐ పార్టీ శతదినోత్సవం సందర్భంగా వారోత్సవాలు, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా పేదల సమస్యలపై పోరాటం చేస్తూ వారికి అండగా నిలబడుతుందన్నారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున



కందవాడలో సీపీఐ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి జంగయ్య, నాయకులు

సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజల కోసం పనిచేసే పార్టీని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఏబీవీపీ మహాసభలను జయప్రదం చేయండి

చేవెళ్ల: వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ పునర్నిర్మాణం సాధ్యం అనే ఉద్దేశంతో పనిచేస్తున్న సంస్థ ఏబీవీపీ అని ఆ సంఘం చేవెళ్ల నగర కార్యదర్శి కె.మహిపాల్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ కళాశాల ఎదుట ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏబీవీపీ ఎదిగిందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 23, 24, 25వ తేదీలలో సిద్దిపేటలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం తగదు

సామాజిక తనిఖీ ప్రిసైడింగ్ అధికారి నరేందర్‌రెడ్డి

కొత్తూరు: ఉపాధిహామీ పనుల పట్ల సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దని సామాజిక తనిఖీ ప్రిసైడింగ్ అధికారి నరేందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ప్రజావేదికలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో ఈ నెల 9 నుంచి 16వ తేదీవరకు 12 గ్రామ పంచాయతీల్లో గ్రామసభల ద్వారా సేకరించిన వివరాలను ఆయన వెల్లడించారు. కాగా తనిఖీల్లో చాలాచోట్ల మొక్కలు చనిపోవడం, ఇంకుడు గుంతలు సక్రమంగా లేకపోవడం, ఒకరికి బదులుగా మరొకరికి డబ్బులు జమచేసినట్లు క్షేత్రస్థాయిలో తనిఖీ అధికారులు గుర్తించినట్లు వివరించారు. ముఖ్యంగా పంచాయతీల్లో ఉపాధిహామీ పనులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో జరిగిన అవకతవకలపై పూర్తి వివరాలను మండల పరిషత్ అధికారులకు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ సునీతామూర్తి, క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఎంపీడీఓ అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

- భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు సామ మాధవరెడ్డి

మొయినాబాద్: రైతులందరికీ రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు సామ మాధవరెడ్డి అన్నారు. మంగళవారం భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ రైతులందరికీ కాలేదన్నారు. అదే విధంగా రైతులు వినియోగించే 15 సంవత్సరాలు దాటిన ట్రాక్టర్ ట్రాలీని స్క్రాబ్‌గా మార్చాలన్న ఆర్‌టీఏ నిబంధనను సవరించాలన్నారు. ట్రాలీ నుంచి పొల్యూషన్ వచ్చే అవకాశం లేదన్నారు. ఈ విషయాలను అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గజేందర్‌గౌడ్, నాయకులు సత్యనారాయణరెడ్డి, రామచంద్రయ్య, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పెంటయ్య, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, జగదీశ్, నర్సింహారెడ్డి, మల్లయ్య, నర్సింలు, చంద్రమౌళి, రామస్వామి తదితరులు ఉన్నారు.

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

శాఖ జిల్లా అధికారి పూర్ణిమ

మొయినాబాద్‌రూరల్: మత్స్యకార సంఘం సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మత్స్యశాఖ జిల్లా అధికారి పూర్ణిమ అన్నారు. మంగళవారం మండలంలోని మత్స్యకార సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మత్స్యకార చైర్మన్ బాకారం మహేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా అధికారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా మత్స్యకారులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభల జిల్లా అధ్యక్షుడు బైర మోనీ మల్లేశ్‌ముదిరాజ్,వివిధ గ్రామాల మత్స్యకారులు మంచిరేవుల శ్రీరాములు, కృష్ణముదిరాజ్, గుండు సురేశ్, బైరమోనీ సతీశ్, కావలి రమేశ్, పూల మల్లేశ్, అశోక్, శ్రీకాంత్, చాకలి యాదగిరి, మహేందర్ పాల్గొన్నారు.